
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.5 , కనిష్ఠం 22.9
నిజామాబాద్
జిల్లా వార్తలు
3
శుక్రవారం 6 డిసెంబరు 2024

జిల్లాకు ప్రొబేషనరీ ఐపీఎస్ నియామకం



ఖిల్లా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు ప్రొబేషనరీ ఐపీఎస్ సాయికిరణ్‌ను నియమించారు. ఆయన 29 వారాల పాటు శిక్షణలో ఉండనున్నారు. నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందిన పత్తిపాక సాయి కిరణ్ వరంగల్ జిల్లాకు చెందిన వారు. బీఈ సివిల్, ఎంబీఏ చేసిన ఆయన 2023 సివిల్ సర్వీస్‌లో 76వ ర్యాంక్ సాధించి ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. అకాడమీ లో శిక్షణ పూర్తి చేసుకున్న ఆయనను జిల్లాకు పంపించారు.

జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి గురువారం సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఆయనకు ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు స్వాగతం పలికారు. ఎన్నికల కమిషనర్ ఒకరోజు జిల్లాలో పర్యటించడంతో పాటు అధికారులతో ఓటరు నమోదు, ఇతర అంశాలపై సమీక్షించనున్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, నగర పాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, అదనపు డీసీపీ కోటేశ్వర్‌రావు, ఆర్‌డివో రాజేంద్రకుమార్, ఏసీపీ రాజావెంకట్‌రెడ్డితో పాటు ఇతర అధికారులు ఉన్నారు.


రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్

ఏసీబీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

● ప్రారంభించిన ఇన్‌చార్జి సీపీ సింధూ శర్మ


ఖిల్లా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా నిజామాబాద్‌లో ఏసీబీ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన ర్యాలీని జిల్లా ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ సింధూ శర్మ గురువారం ప్రారంభించారు. నగరంలోని కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి నెహ్రూపార్క్ వరకు ర్యాలీని నిర్వహించారు. నెహ్రూపార్క్ వద్ద మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో అదనపు డీసీపీ అడ్మిన్ బి.కోటేశ్వర్‌రావు, ట్రైనీ ఐపీఎస్ సాయికిరణ్, ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్, నగర ఏసీపీ రాజావెంకట్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

ప్రొటోకాల్ రగడ

జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ముదురుతున్న వివాదం

- ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్న జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు
- ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నచోట తలెత్తుతున్న ప్రొటోకాల్ పంచాయితీ
- అభివృద్ధి కార్యక్రమాల్లో అధికార పార్టీ నేతలు ప్రాధాన్యమివ్వడం లేదంటున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలు
- ప్రొటోకాల్ పాటించడం లేదని ఉన్నతాధికారులకు జిల్లా నేతల ఫిర్యాదులు



నిజామాబాద్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య ప్రొటోకాల్ రగడ రగులుకుంది. అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని, అధికారపార్టీ నేతలు తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మండిపడుతున్నారు. దీంతో నేతల మధ్య ఘర్షణ వాతావరణం పెరుగుతోంది. అధికార కార్యక్రమాల ప్రారంభోత్సవాల నుంచి పథకాల అమలు వరకు తరచూ గొడవలు తలెత్తుతున్నాయి. పథకాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని గొంతెత్తుతున్నారు. జిల్లా కలెక్టర్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరకు ఫిర్యాదులు చేస్తున్నారు. గత అసెంబ్లీలో పోటీ చేసి ఓడిన అధికార పార్టీ నేతలే నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా ఉండటంతో అన్ని కార్యక్రమాలు నడిపిస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉండటంతో అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో తమకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు ఆరోపణలు చేస్తున్నారు. పూర్తిస్థాయిలో ఒత్తిళ్లను పెంచుతున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో పనిచేస్తున్న అధికారులు మాత్రం వివాదాలు ఎక్కువగా అవుతుండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని కార్యక్రమాల అమల్లో ఉన్నతాధికారులకు విజ్ఞప్తులను చేస్తున్నారు.

ఏడాదిలో పలు అభివృద్ధి పథకాలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతుంది. ఈ సంవత్సరం కాలంలో పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇతర పథకాలను కొనసాగిస్తున్నారు. కొత్త పథకాలను అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎన్నికల సమయంలో జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలో మూడు పార్టీల ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున బోధన్ నుంచి పి.సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుంచి భూపతిరెడ్డిలు ఎన్నికయ్యారు. బాల్కొండ, బాన్సువాడ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశాంత్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు ఎన్నిక కాగా నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ నుంచి ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డిలు ఎన్నికయ్యారు. బాన్సువాడ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కాంగ్రెస్‌లో చేరారు. బీజేపీ ఎమ్మెల్యేలతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల పరిధిలో పథకాల అమల్లో ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరఫున అధికార పార్టీ నుంచి పోటీ చేసిన నేతలతో మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ముత్యాల సునీల్‌కుమార్, పి.వినయ్‌రెడ్డిలు పథకాలను పర్యవేక్షిస్తున్నారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా అన్ని పథకాలు అమలయ్యే విధంగా చూస్తున్నారు. నియోజకవర్గాలకు కొత్త పథకాలను తీసుకురావడంతో పాటు పలు అభివృద్ధి పనులకు నిధులు తెచ్చుకునేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. నియోజక వర్గాల పరిధిలో ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు తమకు

మిగతా 6వ పేజీలో...


ఫిర్యాదులు స్వీకరిస్తున్న బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు

ప్రజాభిప్రాయానికి అనుగుణంగా
నివేదిక అందిస్తాం

● బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాల్లో వివిధ సంఘాల నుంచి వస్తున్న ప్రజాభి ప్రాయానికి అనుగుణంగా బీసీ రిజర్వేషన్‌పై ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందిస్తామని రాష్ట్ర బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో ఆయన గురువారం పర్యటించారు. కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా సంఘాల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఆ జిల్లాల పరిధిలో కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు. ఇప్పటి వరకు ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేశామని తెలిపారు. మిగిలిన ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పరిధిలో సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేసిన తర్వాత ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని తెలి పారు. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వే షన్లు కల్పించాలని విజ్ఞప్తులే ఎక్కువగా వస్తున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం లేని బీసీ కులాలకు అవకాశం కల్పించాలని ఎక్కువ మంది విజ్ఞప్తులు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కమిషన్ ఏర్పాటైందన్నారు. గ్రామ పంచాయతీలు, వార్డులు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలనే విషయంపైనే కమీషన్ అధ్యయనం చేస్తుందని తెలిపారు. బీసీ సంఘాలతో పాటు ఇతర సమాచారాన్ని తీసుకొని ఈ నివేదికను అందిస్తామని ఆయన తెలిపారు. జనాభా దామాషా ప్రకారం కుల వృత్తులపై ఆధారపడిన వారు ఈ దఫా ఎక్కువగా రిజర్వేషన్లను ఆశిస్తున్నారని ఆయన తెలిపారు. నాయీబ్రాహ్మణ సంఘాలు, ముదిరాజ్, మేదరి, పూసల సంఘం, వడ్డెర, కుమ్మరి, యాదవ, రజక, వీరభద్రియ, నకాశి, వాల్మీకి, దూదేకుల, మేర, గాండ్ల కులాల నుంచి ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, కామారెడ్డి జడ్పీ సీఈవో చందర్ రాథోడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి స్రవంతి, బీసీ కార్పొరేషన్ అధికారి రమేష్, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ కార్యక్రమం

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి ఇన్‌స్పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ శుక్రవారం ప్రారంభం కానుంది. జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో విద్యాశాఖ తరఫున ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. శుక్రవారం ఉదయం ప్రారంభ కార్యక్రమం, శనివారం మధ్యాహ్నం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 126 ఇన్‌స్పైర్ అవార్డులు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ న్యూఢిల్లీ విద్యార్థులకు ప్రాజెక్టుల కోసం అకౌంట్‌లో 10వేల రూపాయలను గత మార్చినెలలో జమ చేయగా సంబంధిత గైడ్ టీచర్లు విద్యార్థుల చేత ప్రదర్శనను తయారు చేసి జిల్లా స్థాయి ప్రదర్శనలో ప్రదర్శించేలా విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాస్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనను కూడా నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ప్రదర్శనలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లను అధికారులు నిర్వహించారు.


ప్రాజెక్టుల వివరాలను నమోదు చేస్తున్న సిబ్బంది

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

డిచ్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారం (బీ) గ్రామంలో గురువారం అయ్యప్ప స్వాములు మహాపడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాముల భక్తి గీతాలు ఆలపించారు. ఒక్కో మెట్టుకు ఒక్కో పాట పాడుతూ అయ్యప్ప స్వామికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.




హైదరాబాద్‌లో మొబైల్ యాప్‌ను ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ఆవిష్కరణ

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్‌ను సీఎం రేవంత్‌రెడ్డి గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చెన్నారెడ్డి తదితరులతో కలిసి లాంఛనంగా ఆవిష్కరించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్ తదితరులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా కార్యక్రమాన్ని వీక్షించారు. 22500 కోట్ల రూపాయలను వెచ్చిస్తూ తొలి విడతగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేయనున్నామని సీఎం వెల్లడించారు. నిరుపేద మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, ట్రాన్స్‌జెండర్లకు, గిరిజన, దళిత కుటుంబాల వారిగా ఇండ్ల మంజూరీలో ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సర్వే యాప్ ద్వారా ఎంపిక చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ డివిజన్‌లు, వార్డులలో అధికారులతో కూడిన బృందాలు పర్యటిస్తూ ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కనీసం 400 చదరపు అడుగుల స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకునేలా, ఒక్కో ఇంటికి ప్రభుత్వం 5లక్షల చొప్పున నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో నాలుగు విడతలుగా జమ చేస్తుందన్నారు. పేద కుటుంబాల వారికి సైతం సామాజిక గౌరవం కల్పిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేయాలనే ఉదాత్తమైన ఆశయంతో ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమర్థవంతంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్‌కుమార్ పాల్గొన్నారు.

రైలుకు ఎదురుగా వెళ్లి.. ఆత్మహత్యాయత్నం

- బైక్‌పై రైలుకు ఎదురుగా వెళ్లిన భీంగల్‌కు చెందిన వ్యక్తి
- నవీపేట శివారులో రైలును నిలిపివేసిన లోకో పైలెట్
- వ్యక్తిని అదుపులోకి తీసుకున్న ఆర్‌పీఎఫ్ పోలీసులు



నవీపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రెండు పట్టాల మధ్యన వేగంగా బైక్‌ను నడుపుకుంటూ ఎదురుగా వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలును ఢీకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని ఆర్‌పీఎఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆర్‌పీఎఫ్ సీఐ సుబ్బారెడ్డి, స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భీంగల్‌కు చెందిన 38 ఏళ్ల రాచర్ల జగదీష్ గతంలో ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లి ఇటీవల స్వగ్రామానికి వచ్చాడు. జగదీష్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె, వీరితో పాటు అతడికి తల్లి కూడా ఉంది. ఇటీవల కాలంలో కుటుంబ కలహాలతో భార్యభర్తల మధ్యన తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో నెలన్నర నుంచి జగదీష్ తన కుటుంబ సభ్యులతో నవీపేటలో అద్దెకు ఉంటున్నాడు. బుధవారం రాత్రి సైతం భార్యభర్తల మధ్యన గొడవ జరిగింది. గురువారం ఉదయం 6.45గంటల సమయంలో షిరిడి సాయి నగర్ నుంచి తిరుపతి వెళ్లే వీక్లి ఎక్స్‌ప్రెస్ రైలు రావడంతో నవీపేట ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే గేటుతో పాటు దర్యాపూర్ రైల్వే గేటును మూసి ఉంచారు. నవీపేట ప్రధాన రైల్వేగేటు వద్ద రెండు పట్టాల మధ్యన జగదీష్ తన బైక్‌ను నడుపుకుంటూ దర్యాపూర్ రైల్వేగేటు దాటి ఎదురుగా వస్తున్న రైలు వైపు బైక్‌ను అతి వేగంగా నడుపుకుంటూ ముందుకు సాగాడు. ఈ సమయంలో దర్యాపూర్ రైల్వేగేటు వద్ద నిలిచి ఉన్న పలువురు వాహనదారులు అతడిని నివారించే యత్నం చేసినప్పటికీ వినిపించుకోకుండా బైక్‌పై వేగంగా ముందుకు వెళ్లాడు. ఈ విషయాన్ని ఎదురుగా వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు లోకో పైలెట్ రైలు వేగాన్ని తగ్గించి సిగ్నల్ పాయింట్ వద్ద రైలును పూర్తిగా నిలిపివేశాడు. అయినప్పటికీ బైక్‌పై ముందుకు వెళ్లిన జగదీష్ నిలిపి ఉన్న రైలును సైతం తన బైక్‌తో ఢీకొట్టేందుకు విఫలయత్నం చేశాడు. దీంతో అప్రమత్తమైన లోకో పైలెట్లు అతడిని వారించి వెంటనే తప్పు


జగదీష్‌ను పక్కకు తొలగిస్తున్న లోకో పైలెట్

మిగతా 6వ పేజీలో...






ఎమ్మెల్సీ కవితను కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవీపేట, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గురువారం పలువురు మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ మేరకు హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత స్వగృహానికి నాయకులు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు అత్యధిక సీట్లు గెలుచుకోవాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా, మండల బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

రైతుల ఖాతాల్లో రూ.20.82 కోట్ల జమ

నవీపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బినోల సొసైటీ పరిధిలో వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం విక్రయించిన రైతులకు ఇప్పటి వరకు 20.82కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని బినోల సొసైటీ చైర్మన్ హన్మాండ్లు అన్నారు. గురువారం సొసైటీలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం విక్రయాలకు సంబంధించి 1300మంది రైతుల ఖాతాలలో ఈ డబ్బులను జమ చేయడం జరిగిందని అన్నారు. వివిధ కారణాలతో రుణమాఫీ వర్తించని రైతులకు వెంటనే రుణమాఫీ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబర్, సొసైటీ కార్యదర్శి రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక


సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు

ఎడపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధిహామి పనుల నిర్వహణపై అధికారులు ఆడిట్ నిర్వ హించారు. ఎడపల్లి మండలంలోని పనులు నిర్వహించిన గ్రామాలలో ఆడిట్ నిర్వహించి గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టరు సాయాగౌడ్ ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించారు. ఈ వేదికలో ఒక్కో గ్రామంలో జరిగిన పనులను ఆడిట్ అధికారులు చదివి వినిపించారు. పలు గ్రామాల్లో పనిచేసిన కూలీలకు డబ్బులు ఇంకా రాలేవని, కొన్ని మస్టర్‌లపై అధికారులు సంతకాలు చేయలేదని, హరితహారం, అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన చెట్లు అక్కడక్కడా కొన్ని చనిపోయాయని, కొందరు జాబ్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, కొన్ని చోట్ల పనిచేసిన కాలువల రైతులు పూడ్చి వేశారని సామాజిక తనిఖీలో తేలిందన్నారు, వీటిని సరి చేయాలని పీడీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్, ఏపీఓ శ్రీవాణీ, ఆడిట్ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, ఉపాధిహామీ కూలీలు తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమ్మర్‌పల్లి పోలీసులు

కమ్మర్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు పెరిగి పోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కమ్మర్‌పల్లి ఎస్సై అనీల్ రెడ్డి అద్వర్యంలో పోలీసులు గురువారం గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. వాట్సాప్‌లు, ఫేస్‌బుక్కుల్లో వివిధ పద్దతుల్లో నేరగాలు లింక్‌లు పంపుతుంటారని వాటిని ఓపేన్ చేస్తే మనకు సంబంధించిన బ్యాంక్ అకౌట్‌ల డాటను అడుగుతారని అవి చేబితే మీరు మోసపోతారని అలాటి పొరపాట్లు చేయవద్దని సూచించారు. వీటిపట్ల ప్రజలు ముఖ్యంగా యవత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో ఏఎస్సై నరేందర్, కానిస్టేబుల్ బద్రిపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు కలిగి ఉండాలి

ముప్కాల్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): రాబోయే పదవ తరగతి పరీక్షలకు నిర్వహించే పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జమినేషన్ విజయబాస్కర్ అన్నారు. గురువారం బాల్కొండ మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో మౌళిక సదుపాయాల గురించి ఆదేశించారు. పునర్వ్యవస్థీకరణ విషయంలో సమగ్ర నివేదికను సమర్పించాలని మండల విద్యాధికారిణి ఆదేశించారు. అలాగే ప్లానింగ్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఓ ప్రైవేటు పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దుస్తుల అక్విటెన్స్‌ని పరిశీలించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న సమగ్ర శిక్ష విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో బట్టు రాజేశ్వర్, ఉపాధ్యాయుడు, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలు చేయడం సిగ్గుచేటు

ఎల్లారెడ్డి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల ముందు ప్రజలకు మోసపూరిత అరు హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చకుండా. విజయోత్సవ వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటని ఎల్లారెడ్డి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణాల లక్ష్మారెడ్డి అన్నారు గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీల గారడీ ఆరు అబద్ధాలు, 66 మోసాలు అని ఇచ్చిన హామీలను ఏ ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగలేదని ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు అందించలేదని రైతులకు చేయూత ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే రైతుల పక్షానా పోరాటానికి సిద్ధమని. రాష్ట్రంలో మారింది పాలకులే కానీ పాలన కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పైల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింలు, బత్తిని దేవేందర్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు


చేపూర్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


ముప్కాల్‌లో..

ఆర్మూర్ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చేపూర్, హరిపూర్ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టు విక్రమార్క, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ ఇందూర్ సాయన్న, మాజీ ఎంపీటీసీ జన్నెపల్లి గంగాధర్, దాసరి శ్రీకాంత్, రాంసాన్, శ్రీనివాస్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: ప్రజాపాలన దినోత్సవంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం ముప్కాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల కాంగ్రెస్ మగ్గిడి ముత్యంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి చందరవి, ముస్కు మోహన్, కొమ్ముల శ్రీనివాస్, సాగర్, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ముత్యాల రాములు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గిర్మాజీ గోపి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల అశోక్, పీడీ గంగారాం, జక్కం అశోక్, హర్షద్ పాల్గొన్నారు.

వేల్పూర్: వాడి, సాహెబ్‌పేట్ గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్, నవీన్, రమేష్, మహేందర్, సతీష్, అశోక్ పాల్గొ న్నారు.

కమ్మర్‌పల్లి: మహిళా సంఘాల సంక్షేమమే ధ్యేంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తున్నదని బాల్కొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కమ్మర్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ఏడాది వియోత్సవాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి, జిల్లా నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్, అబ్దుల్ రఫీ, వడిగెల ప్రవీణ్, తక్కూరి దేవేందర్, శ్రీరాముల మురళి పాల్గొన్నారు.

భీమ్‌గల్‌రూరల్: ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా గురువారం మండలంలోని మెండోర గ్రామంలో సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.


మోర్తాడ్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కమ్మర్‌పల్లిలో..

పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి


ఎమ్మెల్యేను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

బోధన్‌రూరల్,డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని, ప్రతి కార్యకర్తను తన గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నివాసంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని నూతనంగా ఎన్నికైన నాయకులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, రెంజల్ మండల అధ్యక్షులు గైని కిరణ్, బోధన్ మండల అధ్యక్షులు యగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ నేల ఆరోగ్య దినోత్సవం

కోటగిరి, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని ఎత్తొండ రైతు వేదికలో గురువారం అంతర్జాతీయ నేల ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఈవో సందీప్ మాట్లాడుతూ నేల ప్రాముఖ్యత, నేలను ఎలా కాపాడుకోవాలి. మట్టి పరీక్షలు ఎలా నిర్వహించాలనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు సయ్యద్, తయ్యబ్, గంగాధర్, బాస్కర్, ఫణీ, కిష్టయ్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై విక్రయాలతో ఇబ్బందులు

బోధన్‌రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని వీక్లి మార్కెట్ ప్రధాన రహదారిపై పలు రకాల వ్యాపారస్తులు కూరగాయలు, మాంసం విక్రయాలు చేస్తుండడంతో రహదారి ఇరుకుగా మారి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సోషల్ వర్కర్ నాగళ్ల హన్మంత్ రావు గురువారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులకు కేటాయించిన సముదాయాలలో వ్యాపారాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట రాధాకృష్ణన్, స్థానికులు తదితరులున్నారు.

సానిటేషన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని 23, 6వార్డులలో గురువారం సానిటేషన్ పనులను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ప్రతీ వార్డుల్లో సానిటేషన్ పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను మున్సిపల్ ట్రాక్టర్‌లకు అందజేయాలని ప్రజలను కోరారు. ఆయన వెంట సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు ఆంక్షలు లేకుండా జీవన భృతి ఇవ్వాలి

కోటగిరి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బీడీ పరిశ్రమలో పని చేసే బీడీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవన భృతి ఇవ్వాలని బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవన భృతి ఇచ్చే సమయంలో 28-02-2014కటాఫ్ డేట్‌ను ఇవ్వడంతో కార్మికులకు జీవన భృతి అందకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా బీడీ కార్మికులకు జీవన భృతి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు కళావతి, లక్ష్మి, అనిత, గంగామణి, వనిత, జమున పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

మోర్తాడ్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను, ఎంపీపీఎస్ పాఠ శాలలను మండల విద్యాధికారి సమ్మిరెడ్డి తనిఖీలు చేశారు. గురువారం మండలంలోని ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, ఎఫ్ఎల్ఎన్ పనితీరు విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎండీఎఫ్ పైనా తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ప్రభాకర్, ప్రగతి, మొహినోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి ట్యాంకుల పరిశీలన

మోస్రా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మోస్రా మండల కేంద్రంలోని గల నీటి ట్యాంకులను మిషన్ భగీరథ జిల్లా అధికారి ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారి అశ్విని పరిశీలించారు. కాలనీ వాసులతో మాట్లాడి నీళ్లు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. నీటి ట్యాంకులు ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని జనాలు తాగునీరుకు ఉపయోగకరంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గ్రామ ప్రజలు ఈ నీరు తాగువచ్చు ఎలాంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ పాల్గొన్నారు.

దివ్యాంగులమని అధైర్యపడొద్దు

జక్రాన్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులమని అధైర్యపడొద్దని, ధైర్యంగా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ రాణించాలని ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. గురువారం జక్రాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వివిధ ఆటల పోటీ లను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు బిస్కెట్‌లు, పెన్నులు, నోట్‌బుక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లింగన్న, మండల పీఆర్‌టీయు అధ్యక్షుడు గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

ఏర్గట్ల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఆనంద్‌రావు మాట్లాడుతూ వికలాంగులు అందరితో సమాన మేనని, వారు విద్యాపరంగా, సామాజికంగా, ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి, ఎంపీవో శివచరణ్, కార్యదర్శి జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

వృద్ధులకు వస్త్రదానం

కోటగిరి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామంలో గురువారం గ్రామానికి చెందిన సంఘ సంస్కర్త మండవ ఆదినారాయణ వృద్దులకు వస్త్ర దానం చేశారు. తన తల్లిదండ్రులు వరమ్మ, అంజయ్య, భార్య రమాదేవిల జ్ఞాపకార్థం వస్త్రదానంతో పాటు అన్నదానం, విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ రెడ్డి, హరిత అనే దంపతులు పాఠశాలలోని ఐదుగురు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఒకరికి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్ రావు, రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం

మెండోర, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆర్థికసాయం ప్రకటించిన విషయం తెలిసిందే. గురువారం కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు గొల్ల మహేందర్, గొల్ల దేవామల్లు, సుదుల ముత్తెష్, గుండెటి శ్రీనివాస్, తక్కల సాయన్న బాధితులు ఒక్కో కుటుంబానికి రూ.10వేల అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల మోహన్, మౌలాన, గంగాధర్, దేవరాజ్, మహేష్, భూమేష్, రాములు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

జన్నేపల్లిలో తాళం వేసిన ఇంట్లో చోరీ

నవీపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లిలో బుధవారం రాత్రి తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిందని స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన యారం రమణ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం తిరుపతికి వెళ్లాడు. అదేరోజు రాత్రి గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాన్ని పగులగొట్టి బీరువాలో ఉన్న లక్ష రూపాయల నగదు, ల్యాప్‌టాప్, కొంత వెండి సామాన్లను ఎత్తుకెళ్లారు. గురువారం చోరీ జరిగిన ఇంటిని ఎస్సై వినయ్ పరిశీలించారు. క్లూస్ టీం సభ్యులు ఆధారాలు సేకరించారు. కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడంతో ఫిర్యాదు రాలేదని ఎస్సై వినయ్ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ

బోధన్‌రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు రైతుల పంట పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి ఆయిల్, కాపర్ కాయిల్స్‌లను చోరీ చేయడం జరిగిందని బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ జాదవ్ మారుతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామన్నారు. గ్రామాల్లోని సీసీ పుటేజీల ద్వారా అన్ని కోణాల్లో విచారించి త్వరలోనే దొంగలను పట్టుకుంటామని హామీ ఇచ్చామన్నారు.

చోరీ కేసులో నిందితుడికి ఏడాది జైలు

కోటగిరి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలో ఓ చోరీ కేసులో అశోక్ అనే నిందితుడికి సంవత్సరం జైలుశిక్ష విధించడంతో పాటు వెయ్యి రూపాయల జరిమాన విధించారని రుద్రూరు ఎస్సై సాయన్న తెలిపారు. వివరాల ప్రకారం రుద్రూరు గ్రామానికి చెందిన శశికళ ఇంట్లో 19-11-2017న మూడు తులాల బంగారం, 10తులాల వెండి ఆభరణాలు, వెయ్యి రూపాయల నగదు చోరీ అయింది. ఈ కేసులో బోధన్ పట్టణానికి చెందిన అశోక్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న వస్తువులను రికవరీ చేశామని ఎస్సై తెలిపారు. ఈ కేసులో చార్జ్‌షీట్ వేయగా బోదన్ కోర్టులో అడిషనల్ జడ్జి సాయిశివ నిందితుడికి సంవత్సరం జైలుశిక్షతో వెయ్యి రూపాయల జరిమాన విధించారని ఎస్‌ఐ తెలిపారు. కేసులో బాధితురాలి తరపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీహెచ్ రాణి వాదనలు వినిపించినట్లు సాయన్న తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రెంజల్,డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలా పేపర్‌మిల్ మీదుగా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌ఐ సాయన్న తెలిపారు. ఎటువంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని ట్రాక్టర్ యాజమానితో పాటు డ్రైవర్లపై కేసు నమోదు చేశామన్నారు. మండలంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మొరం టిప్పర్లు, జేసీబీల పట్టివేత

కోటగిరి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎత్తొండ క్యాంప్‌లో బుధవారం రాత్రి అక్రమంగా మొరం తవ్వుతున్న రెండు జేసీబీ, రెండు టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. అనుమతి లేకుండా మొరం తవ్వకాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోక్సో కేసులో నిందితుడికి రూం ఇచ్చిన లాడ్జి మేనేజర్ అరెస్టు

జక్రాన్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన అజయ్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో నమ్మించి జక్రాన్‌పల్లి మండలానికి చెందిన బాలికను నిర్మల్‌లోని బస్టాండ్ వద్ద వెంకటసాయి లాడ్జికి తీసుకువెళ్లగా ఆ లాడ్జి మేనేజర్ పెద్దపల్లి సత్యనారాయణ డబ్బులకు ఆశపడి మైనర్ అమ్మాయిని వద్ద కమిషన్‌గా ఎక్కువగా డబ్బులు తీసుకొని ఓనర్‌కు తెలియకుండా లాడ్జి రూం ఇచ్చాడని నిందితుడు అజయ్ మైనర్ బాలికను బలవంతం చేయడంతో అక్టోబర్ 30న బాధితురాలి ఫిర్యాదు మేరకు జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమో దు చేసినట్టు డిచ్‌పల్లి సీఐ కె.మల్లేష్, జక్రాన్‌పల్లి ఎస్సై సీహెచ్.తిరుపతి తెలిపారు. నిందితుడు అజయ్‌ను విచారించి అక్టోబర్ 31న నిందితుడిని పట్టుకొని జైలుకు పంపగా నిందితుడు అజయ్ స్టేట్‌మెంట్, ఇతర ఆధా రాల బట్టి సీఐ మల్లేష్ నిందితుడు అజయ్ వద్ద కమీషన్ ఎక్కువ తీసు కొని రూం ఇచ్చినందుకు వెంకటసాయి మేనేజర్ సత్యనారాయణను గురు వారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మైనర్ బాలికలను లాడ్జికి తీసుకువచ్చే యువకులు ఇతర వ్యక్తులకు ఏలాంటి వివరాలు తెలుసు కోకుండా లాడ్జిలో రూంలు ఇవ్వరాదని, ఎవరైనా డబ్బులకు ఆశపడి ఇలాంటి నేరాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ, ఎస్సై హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హాస్టల్ విద్యార్థులు ఇ.ప్రవళిక, జి.జలజలు రాష్ట్రస్థాయి సీనియర్ బెస్‌బాల్ పోటీలకు ఎంపికైన షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ షబానబేగం తెలిపారు. ఈ నెల 4న సుద్దాపల్లి పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన జిల్లా సీనియర్ బెస్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో ఈ నెల 7నుంచి 9వ తేదీ వరకు జగిత్యాల్‌లో జరిగే రాష్ట్రస్థాయి బెస్‌బాల్ పోటీలకు ఎంపిక కావడంతో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనర్సయ్య జిల్లా వ్యాయమ సంఘం ప్రధానకార్యదర్శి బోజ్జ మహేష్ గౌడ్, సొప్పరి వినోద్, తదితరులు పాల్గొన్నారు,

రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని ఎంపిక

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ పాఠశాల విద్యార్థిని కె.భానుశ్రీ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుప్పాల లక్ష్మీనర్సయ్య తెలిపారు. నవంబర్ 15న సుద్దాపల్లిలోని సాంఘీక సంక్షేమ పాఠశాలలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ అండర్ -17 విభాగంలో కె.భానుశ్రీ ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాగా విద్యార్థిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ బోజ్జ మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ బాలికల జట్టు ఎంపిక

ముప్కాల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఈనెల 7నుంచి 10వరకు హైద రాబాద్ జరిగే 31వ ఇంటర్ డిస్ట్రిక్ బాలికల కబడ్డీ జట్టు గురువారం ఎంపి క చేసినట్టు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కె.గంగాధర్ తెలి పారు. నాలుగు రోజుల నుంచి ఎంపిక చేసిన 20మంది క్రీడాకారులకు శిక్షణ ఇస్తూ అందులో 12మంది క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా తరఫు న ఈనెల 7న పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఏర్గట్ల విద్యార్థిని ఎంపిక

ఏర్గట్ల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని పురంషెట్టి నిఖిత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి తెలిపారు. ఈ నెల 7 నుండి 10వ తేదిల్లో జరిగే హైదరాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థిని నిఖితను గురువారం పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

ఫోకస్



● పునర్నిర్మాణ అనంతరం ఇలా మారనున్న స్టేషన్



కామారెడ్డి రైల్వేస్టేషన్‌కు ఆధునిక హంగులు

● యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్న పనులు ● అమృత్‌భారత్ స్టేషన్ పథకం కింద మెరుగులు ● రూ.39.84 కోట్ల వ్యయంతో పునర్‌నిర్మాణం

కామారెడ్డిటౌన్, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి రైల్వేస్టేషన్ కార్పొరేట్ స్థాయిలో ఆధునిక హంగులతో రూపుదిద్దుకుంటుంది. భారతరైల్వేమంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునికరించడం, అభివృద్ధిచేయడమే లక్ష్యంగా పెట్టుకుని ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆలోచనచేస్తుంది. ఇందులో భాగంగా రైల్వేలలో ప్రయాణించే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే దృక్పథంతో భారీస్థాయిలో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్‌లకు నిధులు కేటాయించి రూపురేఖలు మారుస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వేస్టేషన్‌లను ఎంపిక చేయగా అందులో కామారెడ్డి రైల్వేస్టేషన్ సైతం ఉంది.

● 40 రైల్వేస్టేషన్ల ఎంపికలో కామారెడ్డి ఒకటి

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 40 రైల్వేస్టేషన్‌లను ఎంపికచేయగా అందులో కామారెడ్డి రైల్వేస్టేషన్ ఒకటి. 1896లో 629 కి.మి పొడవుతో హైదరాబాద్ నుండి మన్మాడ్ జంక్షన్ రైలుమార్గం ప్రారంభం చేశారు. ఇందులో కామారెడ్డి పట్టణకేంద్రంలో రైల్వేస్టేషన్ ఏర్పాటుచేసి ప్రయాణికులకు రైలుప్రయాణం అందుబాటులోకి తెచ్చారు.ప్రస్తుతం దక్షిణమధ్య రైల్వే ఆధ్వర్యంలో ఉండగా గతంలో నిజాం గ్యారెంటిడ్ స్టేట్ రైల్వే, గోదావరి వ్యాలీ రైల్వేలచే నిర్మించబడిన హైదరాబాద్- మన్మాడ్ రైల్వే లైన్ అని పిలువబడింది. సికింద్రాబాద్- మన్మాడ్ రైలు మార్గం ద్వారా కామారెడ్డి మీదుగా భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులను, ప్రయాణికులకు రవాణాసేవలు కొనసాగుతున్నాయి.

● రూ.39.84 కోట్లతో పునరాభివృద్ధి

కామారెడ్డి రైల్వేస్టేషన్ హైదరాబాద్ డివిజన్ పరిధిలో నాన్ సబర్బన్ గ్రేడ్-4గా వర్గీకరించబడింది. సికింద్రాబాద్,నాగర్‌సోల్, ముంబై, నాందేడ్, తిరుపతి, బెంగళూర్ మొదలైన అనేక మార్గాలలో ప్రయాణించే సూపర్‌ఫాస్ట్ రైళ్లు కామారెడ్డిలో ఆగుతాయి. ఇలాంటి రైల్వేస్టేషన్‌కు ఆధునిక హంగులను కల్పించాలని అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద సౌకర్యాల ప్రణాళికలను తయారుచేశారు. ఈ పథకం కింద రూ.39.84 కోట్లతో రైల్వేపునర్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. సుమారు 360చ.మీ విస్తీర్ణంతో స్టేషన్‌భవన పునారాభివృద్ధి జరుగుతుంది. 2450చ.మీ. స్టేషన్‌ప్రాంగణం అభివృద్ధి చేయనున్నారు.

● రైల్వేస్టేషన్‌లో చేపట్టనున్న పనులు

కామారెడ్డి రైల్వే స్టేషన్ మొదటి ప్రవేశ ద్వారం సౌకర్యాల అభివృద్ధి,రెండో ప్రవేశ ఏర్పాటు,ఉన్న షెడ్‌ను బుకింగ్ కార్యాలయంగా మార్చడం,మొదటి ప్రవేశంలో ఉన్న జీఆర్‌పీ కార్యాలయాన్నికూల్చివేయడం పూర్తికాగా,ట్రాక్ మెషిన్ విశ్రాంతి గదిని జీఆర్‌పీ కార్యాలయంగా మారుస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం 3 లిఫ్టులు, 2 ఎస్కలేటర్ల ఏర్పాటుతో పాటు 12 మీటర్ల వెడల్పుగల పాదచారుల వంతెన నిర్మాణం, ప్లాట్‌ఫారమ్‌కు మెరుగులు, అదనపు కప్పు ఏర్పాటు,దివ్యాంగులకు సౌకర్యాలతో పాటు టాయిలెట్ల నిర్మాణం, ప్రయాణికులకు అనుకులంగా కోచ్‌లను తెలిపే, రైళ్ల రాకపోకలను తెలియజేస్తే సూచికబోర్డులు ఏర్పాటుచేయనున్నారు. మరో మూడు నెలలో కామారెడ్డి రైల్వేస్టేషన్‌ను మోడల్ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దేందుకు యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగుతున్నాయి.





గతంలో కామారెడ్డి రైల్వే స్టేషన్ ఉన్నదిలా..




యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్న పనులు


విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం (ఫైల్)

పోస్టింగ్ ఒకచోట.. విధులు మరోచోట!

● విద్యుత్ శాఖలో వింత ధోరణి

సుభాష్‌నగర్, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): టీజీఎన్‌పీడీసీఎల్ నిజామాబాద్‌డివిజన్ పరిధిలో వింత ధోరణి సాగుతోంది. పోస్టింగ్ ఒకచోట అయినా విధులు మరోచోట చేస్తున్నా ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇటీవల సాధారణ బదిలీల్లో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా బదిలీలు నిర్వహించారు. ఒకటి రెండు చోట్ల బదిలీల్లో అవకతవకలు జరిగిన మళ్లీ సరిదిద్దుకున్నారు. ఇదంతా ఇలా ఉంటే నిజామాబాద్ డివిజన్‌లో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ మహిళా ఉద్యోగి ఇటీవల నిజామాబాద్‌టౌన్-1 ఈఆర్‌వో సెక్షన్‌కు బదిలీ అయ్యింది. బదిలీ అయ్యి నెలలు గడుస్తున్నా నిజామాబాద్ డివిజన్‌లోనే విధులు నిర్వహిస్తోంది. అసలు ఉద్యోగం అటెండర్ అయిన అటెండర్ ఉద్యోగం చేయకుండా జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగం చేస్తుందని పవర్‌హౌజ్ కంపౌండ్ కార్యాలయంలో గుసగుసలు విన్పిస్తున్నాయి. తన కోసం ఒక ప్రత్యేక టేబుల్‌ను ఏర్పాటుచేసుకొని విధులు నిర్వహిస్తోందని తోటి ఉద్యోగులు చెవులు కొరుక్కుంటున్నారు. ఈమహిళా ఉద్యోగికి ఉన్నతాధికారులు అండగా ఉండటంతో మహిళా ఉద్యోగుల చేతలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. అటెండర్ ఉద్యోగం చేయకుండా ఆఫీసర్ ఉద్యోగం చేస్తూ తాను జూనియర్ అసిస్టెంట్ అని చెబుతున్నట్లు బయట ప్రచారం జరుగుతోంది. పోస్టింగ్ ఇచ్చి నెల గడుస్తున్నా అక్కడ ఒక్క రోజు కూడా విధులు నిర్వహించకుండా మధ్యాహ్న సమయంలో బదిలీ అయిన స్థానంలో సంతకాలు చేస్తోంది. ఇదంతా రోజూ జరుగుతున్నా ఉన్నత అధికారులు మాత్రం ఇటు వైపు దృష్టి సారించడం లేదు. అటెండర్ ఉద్యోగం చేయకుండా ఇక్కడ ఉన్న అధికారులు ఆమెకు ప్రమోషన్ ఇచ్చి ఉద్యోగం చేయించడం పట్ల తోటి ఉద్యోగులు మండిపడుతున్నారు. ఉద్యోగి ఎక్కడ విధులు నిర్వహిస్తోందని ఈఆర్‌వో అధికారిని 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. తమ వద్దే విధులు నిర్వహిస్తోందని చెప్పడం కొసమెరుపు. దీనిపై విద్యుత్ విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రాముడి భూములు

50 ఎకరాలు అన్యాక్రాంతం!

● కబ్జాదారుల కబంధ హస్తాల్లో ఆలయ భూములు ● పట్టించుకోని దేవాదాయ శాఖ అధికారులు




ఇందల్వాయి రామాలయం, ప్రక్కన ఏకశిల రాముడి విగ్రహం

డిచ్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి రామాలయానికి చెందిన సుమారు 50 ఎకరాల దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. అయినా నా ఇటు పాలకులు గానీ, దేవాదాయ అధికారులు గానీ కనీసం పట్టించుకోవడం లేదు. రూ. కోట్ల విలువల గల భూములు కబ్జాదారుల కబంధ హస్తల్లో చిక్కుకున్నాయి. ఈ భూములు డిచ్‌పల్లి మండలంలోని సుద్దులం, కోరట్‌పల్లి, గ్రామాల్లో ఉండటంతో ఆ భూములను తమ ఆధనంలోకి తెచ్చుకునేందుకు గత కొన్నేళ్లుగా సాగులో ఉన్న రైతులు అధికారులపై ప్రజా ప్రతినిధులతో ఒత్తిళ్ల తీసుకొచ్చి పట్టాలు చేసుకునేందుకు విశ్వప్రయ త్నాలు చేస్తున్నారు. 50 ఎకరాల దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ఆలయ భూములను రైతులు స్వచ్ఛందంగా సాగు చేస్తున్నారు. గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు భూముల తాలూకు లేఖలు ఇవ్వడం తప్ప ఆ భూములపై సరైన స్పందన కరవవడంతో కబ్జాదారులు భూముల తాలూకు పట్టాలు చేసుకునేందుకు గత ప్రభుత్వ హయాం నుంచే ప్రయత్నాలు చేస్తున్నారు. ఏకశిల రాముడి విగ్రహం గల ఇందల్వాయి రామాల యంలో గతంలో వజ్రాలు, ఏనుగులు, విక్రయించేవారని చరిత్ర చెబుతోంది. ఆలయ భూములు కాపాడాల్సిన అధికారులే కబ్జాదారులకు సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఆలయ భూములను కాపాడాల్సిన బాధ్యత దేవదాయ శాఖ, రెవెన్యూ అధికారులు గ్రామస్థులపై ఎంతైనా ఉంది ఈ విషయమై తహసీల్దార్ ప్రభాకర్‌ను సంప్రదించగా కోరట్‌పల్లి, సుద్దులం శివారులోని రామాలయం భూములు అన్యాక్రాంతం గాకుండా చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో దేవాదయ శాఖకు లేఖ రాస్తామని పేర్కొన్నారు.


● రామాలయ పరిధిలోని భూములు





అధ్వానంగా తయారైన రోడ్డు

గ్రామీణ రోడ్లకు మోక్షమెప్పుడు?

● రూ.45 లక్షలు నిధులు మంజూరైనా మొదలు కాని పనులు ● దూరభారంతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థులు

ముప్కాల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామం నుంచి బాల్కొండ మండలం వన్నెల్ (బీ) గ్రామం వరకు నిర్మించే బీటీ రోడ్డుకు మోక్షమెప్పుడు వస్తుందోనని పలువురు గ్రామస్థులు ఎదురుచూస్తున్నారు. గ్రామాల్లో రహదారుల సుందరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసినప్పటికీ గ్రామరహదారుల నిర్మాణాలు చేపట్టడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలం చెందారు. గత సంవత్సరం నిధులు మంజూరైన పనులు ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో నిత్యం ఈ రహదారి వెంట వెళ్లే వాహనదారులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ రోడ్డు పనులు పూర్తయితే కొత్తపల్లి నుంచి వన్నెల్(బీ) దూరభారం తగ్గుతుంది. ఇక్కడి నుంచి రెంజర్ల, దర్మోరా, శెట్‌పల్లి, వెంచిర్యాల్ వెళ్లే గ్రామాలకు దూరభారం తగ్గి సౌకర్యంగా ఉందనుకున్న ప్రయాణికులకు ఇప్పటివరకు పనులు మాత్రం ముందుకు సాగడంలేదు. ఏడాది క్రితం బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.45 లక్షల వ్యయంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంజూరు చేసి టెండర్ కూడా పూర్తి చేశారు. వన్నెల్(బీ) నుంచి వేంపల్లిరోడ్డు వరకు ఈ మధ్యే బీటీ రోడ్డు వరకు పూర్తిచేశారు. కానీ వేంపల్లిరోడ్డు నుంచి కొత్తపల్లిరోడ్డు పనులు మాత్రం మొదలుపెట్టలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా గుంతలమయం అయ్యాయి. దీంతో అటు వెళ్లే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజలు పడరానిపట్లు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారి పనులను ప్రారంభించాలని గ్రామస్థులు, ప్రజలు కోరుతున్నారు.

పనులు పూర్తి చేయాలి

● రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ, కొత్తపల్లి



గత కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధుల చుట్టూ తి రుగుతున్నా రోడ్డు పనులు చేపట్టడం లేదు. గత ప్రభుత్వ హయాంలో కొత్తపల్లి నుంచి వన్నెల్ వరకు రోడ్డు మంజూరైనప్పటికీ వన్నెల్ నుంచి వేంపల్లి వరకు బీటీ రోడ్డు పనులు పూర్తయినా, వేంపల్లి, కొత్తపల్లి వరకు పనులు ఇంకా మొద లు పెట్టడంలేదు. ప్రజాప్రతినిధులు, అధికారు లు చొరవచూపి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి.

జిల్లాలో ప్రొటోకాల్ రగడ

(ఐదో పేజీ తరువాయి)

తగినవిధంగా అవకాశాలు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని అభివృద్ధి పథకాల్లో భాగస్వాములు చేయడం లేదని విమర్శిస్తున్నారు. నియోజకవర్గాల పరిధిలో తాము ప్రజల నుంచి ఎన్నికై ఎమ్మెల్యేలుగా ఉన్న అభివృద్ధి పనుల్లో మాత్రం ఓడిపోయిన నేతలకు అవకాశం కల్పిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కలెక్టర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు ప్రొటోకాల్‌పై ఫిర్యాదులు చేస్తున్నారు. తమకు తగిన విధంగా ప్రొటోకాల్ కల్పించడంతో పాటు తాము ఎన్నికైన నియోజకవర్గాల్లో అన్ని పథకాల అమలు తమ చేతుల మీదుగానే జరిగే విధంగా చూడాలని కోరుతున్నారు. తాము ఎన్నికల్లో ఓడిపోయిన తమ ప్రభుత్వమే ఉందని సీఎం ఆదేశాలకు అనుగుణంగానే తాము పనులను చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ పథకాలు అందేవిధంగా చూస్తున్నామని వారు వివరిస్తున్నారు. ఈ నియోజకవర్గాల్లో పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం వల్ల ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. ఈ నియోజకవర్గాల పరిధిలో పనిచేసే అధికారులకు కత్తిమీద సాములాగా మారుతోంది. ఓవైపు ఎన్నికైన ఎమ్మెల్యేలు, మరోవైపు అధికార పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన నేతలు పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా విధులను నిర్వహిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రొటోకాల్ వివాదాల పేరుమీద తమపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తుండటంతో ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ పనులను, పథకాలను అమలు చేయడమే తమ బాధ్యత అని ఉన్నతాధికారులతో పాటు నేతలకు వివరిస్తున్నారు. పనులను కొనసాగిస్తున్నారు. గడిచిన కొన్ని నెలలుగా ఈ వివాదం కొనసాగుతుండగా స్థానిక సంస్థల ఎన్నికలు మొదలయ్యే వరకు మరింత పెరిగే అవకాశం కనిపిస్తుంది. జిల్లాలో ప్రొటోకాల్ వివాదాలపై మాత్రం అధికారులు ఆచి తూచి వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనులను కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉందని అన్ని నియోజకవర్గాల్లో పథకాలను అమలయ్యే విధంగా చూసే బాధ్యత తమపై ఉందని కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ఉన్న ఆ నియోజకవర్గాలకు నిధులు రాకుంటే ఇబ్బందులు ఏర్పడుతాయని వారు వివరించారు. ఇరు పార్టీల నేతలు మాత్రం ఈ వివాదం ఎంతవరకు ముదురుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

బైక్‌పై రైలుకు ఎదురుగా వెళ్లి.. ఆత్మహత్యాయత్నం

(ఐదో పేజీ తరువాయి)

కోవాల్సిన హెచ్చరించారు. కుటుంబ కలహాలతో తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నానని జగదీష్ పేర్కొన్నారు. వెంటనే రైలులో ఉన్న పోలీసు సిబ్బంది అతనిని నవీపేట రైల్వే స్టేషన్ తరలించారు. అనంతరం ఆర్‌పీఎఫ్ సీఐ సుబ్బారెడ్డి తన సిబ్బందితో నవీపేట చేరుకుని జగదీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. జగదీష్ రైలు పట్టాల మధ్యన బైక్ నడుపుకుంటూ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఎదురుగా వెళ్లడానికి యత్నించిన దృశ్యాన్ని పలువురు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడంతో ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సుమారు 15నిమిషాల పాటు రైలు పట్టాలపై నిలిచిపోయింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఆర్‌పీఎఫ్ సీఐ సుబ్బారెడ్డి తెలిపారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా విక్కి యాదవ్



నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యువజన కాంగ్రెస్ ఫలితాలలో జిల్లాకు చెందిన విక్కీయాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 మంది ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ పడగా విక్కీయాదవ్ 26500 ఓట్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటీలో నాల్గవ స్థానంలో నిలిచారు. విద్యార్థి నాయకుడిగా 2007 నుంచి ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2015లో యువజన కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షుడిగా, 2017లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా, 2020లో 36వ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేశారు. 2020 నుంచి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. తనను గెలిపించిన యువజన కాంగ్రెస్ నాయకులకు విక్కీయాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మోయిన్ యునిస్..

యువజన కాంగ్రెస్ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా మోయిన్ యునిస్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారు. 2013లో ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నలభై సంవత్సరాల తర్వాత మైనార్టీ యువకుడికి పదవి దక్కడంపై మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని వినతి



మహేష్‌కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గిరిరాజ్ కళాశాల పక్కనగల సర్వే నంబర్ 168లో ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని బహుజన లెఫ్ట్‌పార్టీ, బిఎల్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బనిలత గురువారం టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంతో కాలంగా పేదలు ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని కావున వెంటనే ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఆమెతో పాటు స్వామి, కిశోర్, స్వాతి, చంద్రగౌడ్, శాంతాబాయి ఉన్నారు.

మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రాబోతుంది

● రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. గురువారం రూరల్ మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాఠశాల ప్రహరిగోడ నిర్మాణానికి, సీసీ రోడ్ల నిర్మాణం, తదితర కార్యక్రమాలకు ఆయన భూమి పూజ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఇస్తున్నారని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో నిర్వహించడం లేదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. బీజేపీ రాష్ట్రాల్లో ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి అక్కడ జరగడం లేదన్నారు. తెలంగాణలో గెలిచిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులను తీసుకురాలేకపోతున్నారని మండిపడ్డారు. త్వరలోనే అసెంబ్లీ సమావేశం జరగబోతుందని ఆ సమావేశంలో రుణమాఫీ కాని రైతుల విషయంలో ప్రస్థావించడం జరుగుతుందని అన్నారు. రూరల్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోయారని చేసిన అప్పులను తీర్చుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు నడుస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ఓర్వచాలక విమర్శలు చేస్తున్నాయని మండి పడ్డారు. సమావేశంలో నాయకులు మునిపల్లి సాయరెడ్డి, భాగారెడ్డి, బోజన్న, ఎల్లయ్య, సొసైటీ చైర్మన్లు శ్రీనివాస్, శ్రీధర్, మోహన్, జనార్ధన్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గెలిచిన దామ సుమన్, ఉపాధ్యక్షులుగా బద్దం రోహిత్‌లు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని గురువారం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవ సభ

● హాజరైన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సుభాష్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆడబిడ్డల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ ఆవరణలో ప్రజాపాలన విజయోత్సవ సభ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై మాట్లాడారు. డిసెంబర్ 9న ప్రారంభించిన మహాలక్ష్మి పథకంతో ఆర్టీసికి మంచి డిమాండ్ పెరిగిందన్నారు. పీకల్లోతు కష్టాల్లో ఉన్న ఆర్టీసిని ఆదుకొని అభయం కల్పించామని తెలిపారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి సుమారు కోట్ల రూపాయలను ఆదా చేశామన్నారు. గతంలో ఆర్టీసి బస్సుల్లో 45శాతం మంది ప్రయాణం చేసేవారని ప్రస్తుతం పేద మహిళలు 66శాతం మంది బస్సుల్లో తిరుగుతు న్నారని అన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన సంవత్సరంలో 115 కోట్ల 76లక్షల మంది మహిళా ప్రయాణికులు ప్రయాణం చేశారని కోట్ల రూపాయలు మహిళలకు ప్రభుత్వం వెచ్చించిందని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి ఆర్టీసి బస్సులు లేక ఇబ్బందులు పడే వారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఆర్టీసి బస్సులు బస్టాండ్‌ల పునరుద్ధరణ నూతన బస్టాండ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం రీజినల్ మేనేజర్ జ్యోత్స్న మాట్లాడుతూ నవంబర్ 2024 వరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నందు 6కోట్ల మంది మహిళా ప్రయాణికులు మహాలక్ష్మి పథకాన్ని ఉపయోగించుకున్నారని అన్నారు. ఆదా అయిన రవాణా చార్జీలు మొత్తం 223.60 కోట్లు అని అన్నారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ సరస్వతి మాట్లాడుతూ గత సంవత్సరం 567 బస్సులు ఉండగా ప్రస్తుతం 582 బస్సులతో ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు 75 శాతం ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆనంద్, ఆర్టీసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజాపాలన వారోత్సవం

సుభాష్‌నగర్: ప్రజాపాలన వారోత్సవంలో భాగంగా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఏఆర్‌టి సెంటర్‌లో సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్‌టి సెంటర్‌లో రోగులకు సమాచారం అందించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోస్టర్లు ఏఆర్‌టి సెంటర్‌కు వచ్చే రోగులకు సంబంధించిన విషయాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ దేవి, శ్రీనివాస్, సంతోష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బస్ భవన్ ముట్టడికి ఆర్టీసీ జేఏసీ జిల్లా నాయకులు

సుభాష్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న బస్ భవన్ ముట్టడికి జిల్లా ఆర్టీసి జేఏసీ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆర్టీసి జేఏసీ నాయకులు సాయిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం యూనియన్‌లను లేకుండా చేసిందని తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనియన్‌లను ఏర్పాటు చేసేలా చేస్తామని చెప్పి ఇప్పటి వరకు యూనియన్ల అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఆర్టీసిని ప్రభుత్వం విలీన ప్రక్రియ ఇప్పటి వరకు ముందుకు సాగడం లేదన్నారు. ఆర్టీసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో లింబాద్రి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈనెల 10 నుంచి 12 వరకు సీఎం కప్ పోటీలు

సుభాష్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను డిసెంబర్ 10 నుంచి 12 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి ముత్తెన్న తెలిపారు. అథ్లెటిక్స్ ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు వెబ్‌పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మిగతా వివరాల కోసం 9701177144 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సీపీ కార్యాలయంలో ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

ఖిల్లా, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సీపీ కార్యాలయంలో సెంట్రల్ కంప్లెయింట్ సెల్‌ను ఏర్పాటు చేశామని ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ సింధూశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సౌకర్యార్థం కోసం ఈ సెల్‌ను ఏర్పాటు చేశామని ఫిర్యాదులు చేయవల్సిన వారు సెల్‌నెంబర్ 8712659888 నెంబర్‌కు చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. అక్కడ తీసుకోకుంటే సీఐ కార్యాలయాల్లో ఇవ్వాలన్నారు. అక్కడ కూడా వీలుకాకుంటే ఏసిపి కార్యాలయాల్లో ఫిర్యాదులను అందించాలని కోరారు. అక్కడ కూడా సాధ్యం కాని వారు సీపీ కార్యాలయంలోని ఈ సెల్‌ను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలి

సుభాష్‌నగర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించుకోవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ జనాభాలో 70 శాతం ఉన్న మాదిగ జనాభాకు 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. 30 శాతంలోపు ఉన్న మాలకులాలకు 4 శాతం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. 1 శాతంలోపు ఉన్న ఎస్సీ ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. ఇప్పటి వరకు ఈ రిజర్వేషన్ల ఫలాలను తగురీతిలో అనుభవించని కులాలకు జనాభా ప్రాతిపదికన సూచించిన విధంగా వర్గీకరించి రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా భారత రాజ్యాంగ మూలసూత్రమైన సామాజిక న్యాయాన్ని అమలు చేసినట్లు అవుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ ప్రతినిధులు సంతోష్, నాగేంద్ర, రమేష్, సాయినాథ్, రాజు, వినోద్, సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా హరిదా రచయితల సంఘం మహాసభలు

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): హరిదా రచయితల 6వ మహాసభలు కవులు, సాహితీవేత్తలతో ఘనంగా సాగాయి. నగరంలోని మానిక్‌భండార్‌లో జరిగిన మహాసభలో ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డికి సరస్వతీరాజ్ పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో ఎంతో కృషి చేసిన డాక్టర్ సదాశివ, నందిని సిదారెడ్డి, ఆచార్య ఎన్.గోపి వంటి ప్రముఖులలో నాకు ఈ అవార్డు ప్రధానం చేయడం బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. సాహిత్య రంగంలో కృషి చేసిన వారికి ఈ అవార్డు వెన్నుదన్నుగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాళేశ్వరం శంకర్ మాట్లాడుతూ.. కవిత సృజనలో విమర్శన రచనలో రుబాయిల రూపకల్పనలో అపురూప అనువాదాలతో ఏడు కొలల బాయి అని ఎన్నికల శతకంతో తెలుగు సాహిత్య రంగంలో తెలంగాణ వీరుడిగా నర్సింహారెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకురాలు ప్రతిమరాజ్, ప్రత్యేక అతిథిగా హాజరైన పంచరెడ్డి లక్ష్మణ్, గౌరవ అతిథి నర్సింహారెడ్డిలు నేటి సాహిత్యంపై మాట్లాడారు. అనంతరం 40 మంది కవులతో నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది.

ఆరోపణల్లో వాస్తవం లేదు

● జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని రసూల్‌బీ

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సదరం హోమ్‌లో ఆశ్రమం పొందుతున్న మహిళలను వేధిస్తున్నారనే ఆరోపణలపై జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి రసూల్‌బీ వివరణ ఇచ్చారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సదర్ హోమ్‌లో ఉంటున్న మహిళల చేత సొంత పనులు చేయించుకుంటున్నారనే ఆరోపణలు అవాస్తవమని, ఇంట్లో పనులు చేయించుకుంటున్నామని వార్తల్లో నిజం లేదన్నారు. సదరం హోమ్ కాంట్రాక్టర్ కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు. ఆయన వేధింపుల వల్లే సూపరింటెండెంట్ రాజీనామా చేశారని కావాలనే తమపై ఆరోపణలు చేయిస్తున్నారని అన్నారు. మహిళలకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నామే తప్ప వారిచేత ఎలాంటి పనులు చేయించుకోవడం లేదన్నారు. కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

భూ వివాదంలో ఇరువురిపై కేసు

మోపాల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): భూ వివాదంపై ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు మోపాల్ ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిర్పూర్ తాండాలో గంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డిలకు పక్క పక్కనే వ్యవసాయ భూములు ఉన్నాయని తెలిపారు. గంగారెడ్డి, డ్రైవర్ గుండు నాయక్‌లు కలిసి మధుసూదన్‌రెడ్డి భూమిలో పనిచేస్తున్న వర్కర్స్‌పై వీరు దాడి చేసినట్లు మధుసూదన్‌రెడ్డికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న మధుసూదన్‌రెడ్డి గంగారెడ్డి, గుండునాయక్‌లపై మధుసూదన్‌రెడ్డి, హరీష్‌రెడ్డి కర్రలతో దాడి చేశారు. గంగారెడ్డి కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు మధుసూదన్‌రెడ్డి, అతని అనుచరులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డిలకు గత కొన్నిరోజుల నుంచి భూ వివాదం జరుగుతుందని తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ధర్పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం 2000-01 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ బ్యాచ్‌కు సంబంధించి ఇటీవల మృతి చెందిన తమ చిన్ననాటి మిత్రుల ఆత్మకు శాంతికలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. పాఠశాలలో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రస్తుతం ఏ రంగాల్లో ఉన్నారో తెలుసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు.

వ్యవసాయాధికారుల సలహాలను పాటించాలి

● జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సెన్

డిచ్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంట లు అధిక దిగుబడులు రావలంట తప్పని సరిగా వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సెన్ అన్నారు. నడిపల్లి రైతు వేదికలో గురువారం మాట్లాడారు. పంటల సాగు విధానంలో నూతన పద్ధతులు పాటించి దిగుబడులు పొందలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ప్రదీప్ కుమార్, సుధమాధురి, విస్తీర్ణాధికారులు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి సర్వే చేసి ఇందిరమ్మ ఇళ్లకు కేటాయించాలి

● సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథ నాయకులు

డిచ్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఘన్‌పూర్ ఇస్లాంపూర గ్రామాల్లో నివాసపు ఇళ్లలేని పేదలకు మండల కేంద్రం లోని 349 సర్వే నంబరు లో గల 7ఏకరాల ప్రభుత్వ భూమిని ఇంది రమ్మ ఇళ్లకు ఇవ్వాలని గురువారం తహసీల్దార్ ప్రభాకర్‌కు సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ డివిజన్ సహాయ కార్యదర్శి సాయాగౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మురళి, నాయకులు మోహన్, కిసన్, భాగ్య, శారద, సుజాత, జమున, ఓడ్డెవ్వ, లక్ష్మీ, గంగామని లు ఉన్నారు.

నోటిఫికేషన్ విడుదల

డిచ్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ ఇంటిగ్రేటెడ్, ఎల్ఎల్‌బీ, రివాల్యుయేషన్ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. పీజీ 5ఏళ్ల ఇంటిగ్రెటెడ్ కోర్సుల్లో ఏపీఈ, ఐఎంబీఏ, పీసీహెచ్ ఎల్ఎల్‌బీ, 1,3,4 వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లగ్ సెమిస్టర్ పరీక్షల ఫలితాలు నవంబరు, డిసెంబరులో ప్రకటించిన వారు మాత్రమే అర్హులని సీవోఈ అరుణ తెలిపారు.

నేడు చెక్కుల పంపిణీ

డిచ్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రూరల్ నియోజకవర్గంలోని డిచ్‌పల్లి, మోపాల్, రూరల్ మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పంపిణీ జరగనుందని, ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాలు ప్రారంభం

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బోర్గాం(పి) గ్రామంలోగల శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అఖండ దీపారాధన, గణపతి గౌరీ పుణ్యాహవచన, అంకురార్పణ, హోమం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిం చనున్నారు. రెండవ రోజున శనివారం సుబ్రహ్మణ్య షష్టి (జన్మదినో త్సవం) పురస్కరించుకొని పట్టువస్త్రాల సమర్పణ, సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం, అన్నప్రసాదం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి.

రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది

● రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని, అక్రమ అరెస్టులతో నియంత పోకడలకు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని రూరల్ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం ఆయన ఎక్స్‌లో వీడియో విడుదల చశారు. హరీశ్ రావు, అరెస్ట్ ఖండిస్తున్నామన్నారు.

ఆలయంలో గోషాల ప్రారంభం

డిచ్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ ఆలయంలో గురువారం రాత్రి పురాణం మహేశ్ శర్మ ఆధ్వర్యంలో గోషాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన గాలి నాగరాజు గుప్తా, శోభారాణి గుప్తాలు ఈ గోవు మహాయాగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ గోదానం చేయడం అలవర్చుకోవాలని శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు సిరికొండ విద్యార్థులు

సిరికొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలో ఈ నెల 7 నుంచి 9వరకు జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడల పోటీలకు సిరికొండ పాఠశాలకు చెందిన సిద్ధార్థ, రేవంత్‌లు ఎన్నికయ్యారు. అండర్ 17 విభాగంలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడల పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు సిద్ధార్థ, రేవంత్‌లు ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాల హెచ్ఎం నర్సయ్య తెలిపారు. వారికి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

సిరికొండ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గుండె చికిత్స కోసం, ఆసుపత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.రెండు లక్షల ఎల్‌వోసీని గురువారం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అందజేశారు. మూషీర్‌నగర్‌కు చెందిన దేగావత్ మోహన్ కూతురు చిన్నారి ప్రతిభ గుండె చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి బాస్కర్ రెడ్డి, నాయకులు సంతోష్, గురిజల నరేష్ తదితరులు ఉన్నారు.

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.105	రూ.150	రూ. 170
వెన్‌కాబ్(కిలో)	రూ.110	రూ.160	రూ. 180



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.79200	రూ.73000	రూ.950

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : పుష్ప-2 (10.15, 2.20, 6.25, 10.30)
స్క్రీన్-2 : పుష్ప-2 (9.30, 1.35, 5.40, 9.45)
స్క్రీన్-3 : పుష్ప-2 (10.00, 2.05, 6.10, 10.15)
స్క్రీన్-4 : పుష్ప-2 (9.45, 1.50, 5.55, 10.00)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)



దేవి : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
నటరాజ్ : పుష్ప-2 (హిందీ) (10.00, 2.00, 6.00, 10.00)
విజయ్ : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
లలితామహల్: పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)

- నిజామాబాద్ అర్బన్